


డి కొత్తపల్లి లో విజయోత్సవ ర్యాలీ

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ




సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు : 14

## ఈ సోమవారం నుండి యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం..

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి ):



గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం (22.12.2025) నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.

# ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో ఆన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, షేర్లపై వచ్చే డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లైమ్‌లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లైమ్ చేయకుండా మిగిలిపోతు న్నాయని అన్నారు.ప్రజలు తమ పేరుపై ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు, మర్చి పోయిన ఖాతాలు, నిలిచిపో యిన డివిడెండ్లు ...మిగతా 2లో



## రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలి

2






## నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు

### ఉన్నత స్థాయికి ఎదిగితేనే గుర్తింపు యాదాద్రి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ

## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో బంధారపు లక్ష్మణ్ కాంగ్రెస్‌లో చేరిక

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):

మండలంలోని పీలయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బంధారపు సుమలత లక్ష్మణ్ గౌడ్ శనివారం రోజున 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు విధానాలు నచ్చక, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సర్పంచ్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలి

**రోడ్డు భద్రత సామాజిక భద్రత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలి**

**రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**నల్గొండ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలని, రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు - 2026 పై హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రోడ్డు భద్రత సామాజిక భద్రత అని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని మంత్రి అన్నారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమ నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల



వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం ఆయన చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర స్థాయి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్ లు హాజరు కాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఏ ఎస్ పి రమేష్, ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, రవాణా శాఖ డిటిసిపి వాణి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వంటి అంశాలపై తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పారు. కొందరు ఖాతాదారులు చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు,నామినేషన్ లేకపోవడం, కేవైసీ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో తమ సొంత డబ్బును పొందలేకపోతున్నారని, ఈ నేపథ్యంలో ప్రతి ఖాతాదారు తన బ్యాంకు ఖాతా వివరాలు అప్డేట్ చేసుకోవాలని, నామినీని తప్పనిసరిగా నమోదు



చేయాలని, షేర్లు, మ్యూచువల్ ఫండ్లకు సంబంధించి డీమ్యాట్ ఖాతా వివరాలు సరైనవిగా ఉంచాలని, బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ సంస్థలు, పెట్టుబడి సంస్థలు గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అన్ క్లైమెడ్ డబ్బును క్లైమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని,ఇందుకు అవసరమైన పత్రాలు, ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, కార్మికులు, రైతులు వంటి వర్గాలకు తమ పేరుపై ఉన్న పొదుపులు, పెట్టుబడులు, బీమా లాభాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల విద్యార్థులకు స్కాలర్షిప్





లు అందించడంలో నల్గొండ జిల్లా మొదటి స్థానం లోకి రావడానికి బ్యాంకర్ల కృషి అభినందనీయమన్నారు. ఒక్క నల్గొండ జిల్లా బ్యాంకుల లోనే 66 కోట్ల రూపాయల అన్ క్లైమెడ్ నిధులు ఉంటే, భారతదేశ మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిసి సుమారు 2500 కోట్లు రూపాయల అన్ క్లైమెడ్ నిధులు ఉంటాయని, వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. "మీ డబ్బు మీ సొంతం" చేసుకోవాలని, దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు. సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒక ఖాతాదారునికి సంబంధించి 18 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడినందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రం, ప్రకాశం బజార్ లోని ఎస్బిఐ మేనేజర్ మైత్రిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. అలాగే మర్చిపోయిన తన అన్నెమ్డ్ ఖాతాలో ఉండిపోయి తిరిగి పొందిన ఖాతాదారునికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జిఎం ఎంజీ సుప్రభాత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఎస్బిఐ ఆర్ఎం శివకృష్ణ, టి జి బిఆర్ ఎం విజయ్ కుమార్, నాబార్డిపిఎం వినయ్ , ఎల్డిఎం శ్రామిక్ పాల్గొన్నారు.

# డి కొత్తపల్లి లో విజయోత్సవ ర్యాలీ.

**నాగారం డిసెంబర్ 20 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామంలో ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ బలపర్చిన అభ్యర్థి దోమలపల్లి సంధ్య గోవర్ధన్ విజయం సాధించడం తో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరినీ కలుపుకొని పోవాలన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు అందరు గ్రామ అభివృద్ధికి సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని సూచించారు. ర్యాలీ సమయం లో ఎర్ర జెండాలు తో గ్రామం ఎరుపెక్కింది. నాయకులు కార్యకర్తలు ఉత్సాహం తో ర్యాలీ లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. కోటేశ్వర్ రావు సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి దేవిడ్ కుమార్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఇరుగురు సాగర్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు సంపేట కాశయ్య పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యానాల సుధాకర్ రెడ్డి బయ్యం లింగయ్య సంపేట కృష్ణమూర్తి దిగోజు పోతులూర చారి నాగేష్ వెంకన్న ఉపసర్పంచ్ చింతలచెరువు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు

**ఉన్నత స్థాయికి ఎదిగితేనే గుర్తింపు**

**యాదాద్రి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ**

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి) : నేటి విద్యార్థులే దేశానికి రేపటి భవిష్యత్తు అని యాదాద్రి భువనగిరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామంలో శనివారం రియలబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 321 మంది పదవ తరగతి విద్యార్థులకు 1.80 లక్షల విలువైన స్నాక్స్ నీళ్ల సీసాలు పరీక్ష ప్యాడ్లు పెన్నులు జయశ్రీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రియలబుల్ ట్రస్ట్ పోషకాహారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పోషకాహారంతో విద్యార్థులకు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు తమ ముందు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పట్టుదలతో జీవితాన్ని గెలవాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగితే ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు దేశానికి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో సత్యనారాయణ, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, రియలబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి, మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, దీప జోషి, హనుమంతు, ఉదయ, అశోక్, రఘుమారెడ్డి, సురేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం

**నకారా సేవలు చిరస్మరణీయం**

**పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి**

**విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య**





**కోదాడ టౌన్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

విశ్రాంత ఉద్యోగులు సమాజంలో ఉన్నత స్థానంలో గౌరవంగా జీవించేందుకు నకారా చేసిన కృషి చిరస్మరణీయమని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అన్నారు. శనివారం జాతీయ పెన్షనర్ల దినోత్సవంను పురస్కరించుకొని కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షన్ బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని సుదీర్ఘకాలం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులు పెన్షన్ లేకపోవడం సరి కాదని భావించి తన బాధ్యతగా కర్తవ్యం గా న్యాయస్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకువచ్చేందుకు నకారా ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్లకు ప్రాధాన్యత తగ్గించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాల నుండి నా పెన్షనర్లతో పాటు సంఘ భవనానికి సంఘ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందజేసిన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, హమీద్ ఖాన్, విద్యాసాగర్ రఘువర ప్రసాద్, వీరబాబు, హాజీ నాయక్, ఎస్ దాని, భ్రమరాంబ, శోభ, అమృత రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తొలి సారథులకు సవాలే..

**-పల్లె పాలనలో అత్యధికులు కొత్తవారే**

**-మెజార్టీ గ్రామాల్లో మొదటిసారిగా ఎన్నికైన సర్పంచ్ లు**

**-నిలిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు**

**-గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు**

**-సకాలంలో అందని బిల్లులు**

**నిడమనూరు, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):**

పల్లెపోరు ముగిసింది. మరో రెండు రోజుల్లో కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరనున్నాయి. నూతన సర్పంచ్ లు పాలన అందుబాటులోకి రానుంది. అయితే నిడమానూరు మండలంలో 29 గ్రామ పంచాయతీలున్నాయి. అన్ని చోట్ల సర్పంచ్ గా తొలిసారిగా ఎన్నికైన వారే ఉన్నారు. మండలాల్లో ఈ సారి కొత్తవారే పల్లె పాలన పగ్గాలు చేపట్టనున్నారు.పాలన అను భవం, రాజకీయ నేపథ్యం లేని వారే ఎక్కువగా ఉన్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని, అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వీరు అనేక హామీలిచ్చారు. అయితే ప్రస్తుతం గ్రామాల్లో సమ స్యలు పేరుకుపోవడం, కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధు లు విడుదల నిలిచిపోవడంతో వీరు ప్రజల నమ్మకాన్ని నిలబె ట్టుకునేలా ఏ విధంగా పాలన సాగిస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో వీరికి పల్లెపాలన సవాల్ గా మారనుంది.

**-నిలిచిన నిధుల విడుదల**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం (ఎఫ్ఎఫ్సీ), రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్.ఎఫ్సీ) నిధులను గ్రామాల్లోని జనాభా దామాషా ప్రకారం కేటాయిస్తుంది. అయితే పంచాయతీలకు పాలకవ ర్గాలు లేకపోవడంతో రెండేళ్లుగా ఈ నిధుల విడుదల పూర్తిగా నిలిచిపోయింది. దీంతో జీపీల ఖజానాలు నిండుకున్నాయి. నయాపైసా లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేని పరిస్థితి, అత్యవసర పనులకు పంచాయతీ కార్యద ర్శులు అప్పులు చేయాల్సిన దుస్థితి.

**-సమస్యలు స్వాగతం..**

నల్లగొండ జిల్లాలోని నిడమనూరు మండలంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్లకు గ్రామాల్లోని సమస్యలు స్వాగతం పలకనున్నాయి. రెండేళ్లుగా ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకు పోయాయి. పారిశుద్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ సైతం చేపట్టలేని దుస్థితి. ట్రాక్టర్ కిస్తీలు సైతం రెండేళ్లుగా చెల్లించడం లేదు. నెలల తరబడి పేరుకుపోవడంతో వాటికి బ్యాంకులు అదనంగా వడ్డీలు వేస్తున్నాయి. వీటితో పాటు కరెంట్ బిల్లులు సైతం పెను భారం గా మారాయి. డీజిల్ కు సైతం డబ్బుల్లేక పలు జీపీ ల్లో ట్రాక్టర్లు మూలనపడి ఉన్నాయి. ఇక నీటి సర ఫరాకు సంబంధించి




మోటార్ల మరమ్మతులకు సం బంధించిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ప్రధాన డ్రెయినేజీలను శుభ్రం చేయలేని పరిస్థితి ఉంది. ఇలా పలు సమస్యలతో పంచాయతీలు సతమతమ వుతున్నాయి. వీటిని పరిష్కరించడం కొత్త సర్పంచ్ లకు సవాల్ గా మారనుంది. అలాగే ఎన్నికల సంద ర్భంగా ఆలయాలు, లైబ్రరీలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించి ఇస్తామని, పంట చేలకు రోడ్లు వేయిస్తామని, గ్రామంలో అన్ని చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలుచేపట్టడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీలిచ్చారు. నిధుల కొర తతో చిన్నపాటి సమస్యలే పరిష్కరించలేని పరిస్థితి ఉండగా హామీల అమలు వారికి కత్తిమీద సాము గానే మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**-పరేషాన్లో కార్యదర్శులు..**

ప్రత్యేకాధికారుల పాలనలో పంచాయతీ కార్యదర్శులే అన్నీ తామై వ్యవహరించారు. ప్రభుత్వాల నుంచి నిధుల విడుదల నిలిచిపోవడంతో గ్రామాల్లో అత్యవసర పనులకు వారే తమ జేబుల్లో నుంచి వెచ్చించారు. ప్రస్తుతం వాటికి సంబంధించిన బిల్లులన్నీ పెండింగ్లో ఉన్నాయి. తాజాగా కొత్త పాలకవర్గాలు రానుండటంతో ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలవుతాయని భావిస్తున్నారు. అయితే కొత్తగా బాధ్య తలు చేపట్టిన సర్పంచ్లు పెండింగ్ బిల్లులను తమకు చెల్లిస్తారా లేదా అనే దానిపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు అడ్డుపడితే తమ పరిస్థితేంటనే దానిపై మదనపడుతున్నారు.

# రైతులు మొబైల్ యాప్ ద్వారా యూరియా పొందాలి

**గుండాల,డిసెంబర్20 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాలు,సహకార సంఘాల వద్ద బార్లు తీరుతూ ఇబ్బందులు పడకుండా,ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మొబైల్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని గుండాల తాసిల్దార్ ఎస్.హరికృష్ణ సూచించారు.తాసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,యూరియా పంపిణీలో పారదర్శకత తీసుకురావడం,రైతులకు సమయం శ్రమ ఆదా చేయడమే లక్ష్యంగా ఈ యాప్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు.రైతు పట్టా పాసుపుస్తకం నంబర్ నమోదు చేయగానే,లింక్ అయిన మొబైల్ నంబర్కు ఓటీపీ వస్తుందని,దాన్ని నమోదు చేసిన వెంటనే రైతుకు సంబంధించిన భూమి విస్తీర్ణం,సాగు చేసిన పంట ఆధారంగా అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేసుకోవచ్చని వివరించారు.భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా సరఫరా విడతల వారీగా జరుగుతుందని తెలిపారు.ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రెండు విడతల్లోఐదు నుంచి 20 ఎకరాల భూమి ఉన్న రైతులకు మూడు విడతల్లో20 ఎకరాలకు మించిన భూమి ఉన్న రైతులకు నాలుగు విడతల్లోయూరియా అందజేస్తామని తెలిపారు.బుక్ చేసుకున్న యూరియా 24 గంటల పాటు మాత్రమే అందుబాటులో ఉంటుందని,ఆ సమయంలో తీసుకోకపోతే మళ్లీ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.గడువు ముగిసిన యూరియా తిరిగి స్టాక్లోకి వెళ్తుందని స్పష్టం చేశారు.ఈ విధానం ద్వారా యూరియా నిల్వలు,పంపిణీపై నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని,అక్రమ రవాణా,దుర్వినియోగాన్ని అరికట్టవచ్చని అన్నారు.ప్రతి రైతు ఈ యాప్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చండీ రాణి,మండల పంచాయతీ అధికారి సలీం,గ్రామ పరిపాలన అధికారులు లింగయ్య, సైదులు,కృష్ణ,ఏఈఓ క్రాంతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు

## మండల విద్యాధికారి లక్ష్మి

**ఆలేరు డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు పాఠశాల స్థాయి పరీక్షలు తెలంగాణ గణితపురం ఆధ్వర్యంలో గణిత ప్రతిభ పరీక్ష శనివారం నిర్వహించగా ముగ్గురు విజేతలుగా ఎంపికయ్యారు. మొదటి స్థానంలో రేష్మ, సారాజిపేట, ద్వితీయ స్థానంలో మనోజ్ కుమార్ ఆలేరు, తృతీయ స్థానంలో సృజన, లిఖిత, సంజన ఆలేరు బాలికల పాఠశాల, కొలనుపాక, అదేవిధంగా మైనార్టీ గురుకుల నుండి సన ,సానియా లు విజేతలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు సంధ్య, పరమేశ్వరరావు, రేష్మా రెడ్డి, గణిత ఉపాధ్యాయులు శ్వేతా బిందు



, ఆలేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, పసుపులేటి నరేంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులకు ఎమ్మెల్యే పరామర్శ

**గెలుపుఓటమి అతీతంగా గ్రామాభివృద్ధికి కలిసి పనిచేద్దాం: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**గుండాల, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**



గుండాల మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులను ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం పరామర్శించారు.మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన,ఓడిపోయిన అభ్యర్థులను స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి కలిసి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజమని,ఓటమిని గెలుపుగా మార్చుకుంటూ గ్రామాభివృద్ధిలో ముందుండాలని అభ్యర్థులకు సూచించారు.గెలిచిన అభ్యర్థులతో పాటు ఓడిపోయిన అభ్యర్థులు కూడా కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.పలు గ్రామాల్లో అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారో,ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకుని,భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు రాకుండా సూచనలు చేశారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు ఓడిపోయిన అభ్యర్థులను కూడా భాగస్వాములను చేసుకుని అమలు చేస్తామని,పార్టీ వారికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గుండాల మండలంలోని ఆనంతారం,సుద్దాల,వెల్మజాల,పాచిల్ల,తుర్కలాశపురం,పెద్దపాడిశాల, మసాన్‌పల్లి గ్రామాల్లో పర్యటించి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,నూనెముంతల విమల వెంకటేశ్వర్లు,ఏలూరి రామిరెడ్డి,ద్యాప కృష్ణారెడ్డి,పొడిచెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలు యాప్ ద్వారానే జరుగుతాయి

**ఆలేరు డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

రైతులకు యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని మండల ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు గ్రామ పరిపాలన అధికారులకు ఏఈఓ లకు ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ రూపొందించిన ప్రత్యేకమైన ఫర్టిలైజర్ యాప్ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అనురాధ దేవి, ఏవో శ్రీనివాస్, ఆలేరు ఎస్సై వినయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు



# అశ్విని పై చదువుల కోసం 25వేల రూపాయలు ఆర్థిక సహాయం

**ఆలేరు డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సంఘమిత్ర



సేవా సంస్థ చైర్మన్ బోట్ల సంపత్ జన్మదిన వేడుకలను శనివారం ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించి జన్మదిన సందర్భంగా బండ అశ్వినికి పై చదువుల కోసం 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సంస్థ విద్య ఉపాధి వైద్యం రంగాలలో సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్, తునికి దశరథ, ఎగిడి సంపత్, బందెల సుభాష్, వడ్డేమాన్ నరేందర్, భాను ,ప్రకాష్, మహేష్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్ ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి

**కోదాడ రూరల్ సీఐ బీసీ కనుకనే సస్పెండ్ చేశారు. మిగతా వారిపై చర్యలు ఎందుకు తీసుకోరు**

**రెడ్డి కులస్తులు అంత కలిసి ఒక దళిత బిడ్డను పొట్టన పెట్టుకున్నారు**

**దళితుల ప్రాణాలు అంటే విలువ లేదా ఎమ్మెల్యే**

**?కేసును నీరుగార్చేందుకు డీఎస్పీల కుట్ర ఉన్నతాధికారులపైనా చర్యలకు డిమాండ్**

**శాఖాపరమైన చర్యల్లో వివక్ష వద్దు.. ఎస్ఐ సురేష్ రెడ్డిపై వేటు వేయాల్సిందే**

**శాంతియుత పోరాటం ముగిసింది.. ఇక రోడ్డెక్కి తేల్చుకుంటాం**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**

**కోదాడ టౌన్,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో ప్రధాన నిందితుడు చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి తో పాటు సంబంధిత అధికారులు అందరిపై చట్టపరంగా, శాఖపరమైన చర్యలు తీసుకోవడమే తమ ప్రధానమైన డిమాండ్ అని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిలుకూరు ఎస్సై రెడ్డి కమ్యూనిటీ కావడం వాళ్ళనే కేవలం ఎస్ పి ఆఫీస్ కు అటాచ్ చేసి బీసీ అయినటువంటి రూరల్ సీఐపై సస్పెండ్ వేటు వేశారని అన్నారు. రాజేష్ కేసులో తము కులాలకు,మతాలకు అతీతంగా డీజీపీకి, ఎస్సీ కమిషన్ కు కేసులో తమ వాళ్ళు ఉన్న చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేసామని తెలిపారు. ఎస్కార్ట్ వచ్చిన వారిపై కేసును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించిన డీఎస్పీ,ఎస్పీపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో ఎవరూ లేనట్టుగా రెడ్డి కమ్యూనిటీకి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి పోస్టుమార్టం ఎందుకు చేశారు. అదే రోజు రాత్రి చిలుకూరు ఎస్సై పై పోస్టుమార్టం చేసిన డాక్టర్ ను ఎందుకు కలిశారు. పోస్టుమార్టం వీడియోను చిత్రీకరించేందుకు హైదరాబాద్ నగరంలో ఎవరూ లేనట్టుగా కోదాడ పట్టణంలోని మయూరి స్టూడియో రామకృష్ణారెడ్డి ని పిలిపించి ఎందుకు వీడియో తీయించారు.రెడ్డి కులస్తులు అంతా కలిసి ఒక దళిత యువకుడి ని పొట్టన పెట్టుకున్నారు.?ఈ హత్య కేసులో స్థానిక ఎమ్మెల్యే ప్రత్యక్ష భాగస్వామిగా ఉన్నారని దళితుల ప్రాణాలు అంటే మీకు అంత చౌకగా కనిపిస్తున్నాయా ఎమ్మెల్యే గారు?" అని ఆయన నిలదీశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ ఉదంతంపై ఏమీ పట్టనట్లు వ్యవహరించడం బాధాకరమని



అన్నారు. దళిత బిడ్డకు అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉన్న ఈ నాయకులు రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగ వాడల్లో, పల్లెల్లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మాదిగ జాతి భవిష్యత్తు మరియు అస్తిత్వమే తమకు ముఖ్యమని, దీనిపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

లాక్ అప్ డెత్ కేసులో బాధ్యులైన వారందరిపై హత్య నేరం మోపి 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి సర్వీస్ నుంచి పూర్తిగా తొలగించాలన్నారు లేనిపక్షంలో తాము ఇప్పటి వరకు శాంతియుతంగా నిరసన తెలిపామని ఇకపై రోడ్డు ఎక్కి తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.

# మిర్యాలగూడ నూతన ఎంఈఓ గా మాంగ్య నాయక్

**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండల విద్యాధికారిగా రమావత్ మాంగ్య నాయక్ శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో భాద్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహించిన లావూరి బాలు నాయక్ బదిలీపై వెళ్లగా,





ఆయన స్థానంలో ఉట్లపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న మాంగ్యా నాయక్ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని,పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలనికోరారు. అనంతరం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ఉపాధ్యాయులు,వివిధ సంఘాల నాయకులు మండల విద్యాధికారి ని శాలువ,పూల దండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగళ,ధర్మ నాయక్, కరుణాకర్ రెడ్డి, భిక్షపతి,రాజు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్,గుడిపాటి కోటయ్య,వివిధ సంఘాల నాయకులు చేగొండి మురళీ యాదవ్,పుట్ల నాగేశ్వర్ రావు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

## ఏఐకే ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి

**ఆలేరు డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి )**

గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం వల్ల రైతు కూలీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని నిజంగా ఉపాధి హామీ కూలీల పట్ల మోడీ ప్రభుత్వనికి ప్రేమే ఉంటే వారికి పెరుగుతున్న ధరలకనుగుంగ రోజుకు 6 వందల రూపాయలను రోజు కూలి కొలతల తో సంబంధం లేకుండా కూలి పెంచాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిక్షపతి అన్నారు. విద్యుత్ సంస్కరణ విత్తన బిల్లులను వ్యతిరేక్రీస్తు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఆడివయ్య, సహదేవ్,పద్మ సుదర్శన్,బాల మల్లేష్, మంకయ్య, అంజయ్య, గోపాల్ రెడ్డి, కొమురయ్య , రమేష్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



# నూతన ఉపాధి బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాలి

## ఎంసీపీఐ (యు)డిమాండ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

దేశంలోని అత్యంత పేదలకు ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో తీసుకు వచ్చిన కొత్త బిల్లు ను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎం సి పి ఐ యు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి లో పసుపుల చంద్రకళ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కొత్త పథకంలోఉపాధి హామీ రోజులను 120 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ వాస్తవానికి కొత్త బిల్లులో ఉన్న ఉపాధి కూలీల హక్కులను బలహీనపరిచి కూలీలను తొలగించే నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులలో బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర కార్యదర్శి గాద గాని రవి కోరారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించడమే లక్ష్యంగా చేసుకున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను వెనుకకుతీసుకోవాలన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. ప్రజావ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ఎంసీపీఐ(యూ) కార్యకర్తలు పోరాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టం నియంత్రణను పూర్తిగా తన ఆధీనంలో తీసుకొని రాష్ట్రాలకు గణనీయమైన ఆర్థిక భారాన్ని బదిలీ చేస్తుందన్నారు. ఈ బిల్లులోనీ ఒక ప్రమాదకరమైన నిబంధన వ్యవసాయ సీజన్లో ఉపాధి హామీని 60 రోజుల వరకు స్తంభింప చేయడానికి అనుమతిస్తుందన్నారు. ప్రస్తుతం ఉపాధి చట్టంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పని నిలిపివేయడానికి ఎలాంటి నిబంధన లేదని, కొత్త బిల్లు ఉపాధి డిమాండు అత్యధికంగా ఉన్నప్పుడు విత్తనాలు విత్తడం కోతతో




సహా అత్యంత రద్దీగా ఉండే వ్యవసాయ కాలాలలో పనులను నిలిపివే సేందుకు రాష్ట్రాలు ముందస్తు నోటిఫికేషన్లు జారీ చేయడానికి వీలు కల్పిస్తుంది అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలను కలుపుకొని ఎం సి పి ఐ యు పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వస్కుల మట్టయ్య,జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ,జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, జిల్లా కమిటీ సభ్యుడు రామాంజి, జ్యోతి,ధీరావత్ మోహన్ నాయక్, మంద మల్లేష్, రవీందర్,వీరన్న, ఆశీర్వాదం,రమణ పాల్గొన్నారు.

# ధనుర్వాసం పురస్కరించుకొని గోదాదేవి పల్లకి సేవ నగర సంకీర్తన

**రామన్నపేట డిసెంబర్ 20 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ధనుర్వాసం పురస్కరించుకొని గోదాదేవి ఆండాలు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం నగర సంకీర్తన గ్రామంలో ప్రధాన వీధులలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి రామాలయం రేణుక ఎల్లమ్మ ఆలయాల గుండా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు అక్కడినుండి వికాస్ ఫంక్షన్ హాల్ వరకు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాలు కొనసాగాయి ఈ కార్యక్రమాలు ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు నిత్యానందం, రామాలయ అర్చకులు జేల్లా నిరంజన్, రామన్నపేట చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంజనేయ స్వామి ఆలయ భజన మండలి భక్త బృందం గ్రామ మహిళలు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ధనుర్వాసం ఎంతో పవిత్రమైన మాసమని





దైవానికి ఇష్టమైన మాసమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం దీపారాధన చేస్తూ ఆలయాల సందర్శన భగవంతుని దర్శనాలు ఎంతో శ్రేష్టమని ఆ రకంగా దైవ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ గ్రామంలో గోదాదేవి పల్లకి సేవ నిర్వహించడం ఈ గ్రామానికి ఎంతో శ్రేష్టమని ఆ అమ్మవారి కృపా కటాక్షములు ఈ గ్రామ ప్రజల పైన పాడి పంటల పైన ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి మాల ధరలు ఆంజనేయ స్వామి భక్త బృందం సీతారామచంద్రస్వామి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై సస్పెన్షన్ వేటు

తుర్కపల్లి మండలం, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై మూడు సంవత్సరాల పాటు సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసే ఇతర పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. సస్పెండ్ చేసిన వారిలో మాదాపూర్ గ్రామానికి చెందిన కొమ్మిరి శెట్టి నరసింహులు ,పంది ఉపేందర్ ,చిన్న లక్ష్మాపూర్ కు చెందిన మేడిపల్లి ఆగభూషి, పిన్నపురెడ్డి భూపాల్ రెడ్డి, రేఖల పోచయ్య, ధర్మారం కు చెందిన మహమ్మద్ అసాద్ బేగ్, తుర్కపల్లి కి చెందిన పసుల సత్యనారాయణ లను సస్పెండ్ చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని క్రమశిక్షణ తప్పితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు అయినాల మహేందర్ రెడ్డి, పనిగట్ల సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ ప్రేమ గుణం, సేవా మార్గంలో వెళ్లాలి

క్రీస్తు బోధనలు అనుసరణీయం

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

క్రైస్తవులతో కలిసి సెమీ క్రిస్మస్ ప్రార్థనలు



మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ): ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ ప్రేమే గుణం, సేవి మార్గంగా ముందుకు వెళ్లాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. శనివారం దామరచర్ల మండల



కేంద్రంలోని చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు దామరచర్ల నూతన సర్పంచ్ బంటు రేణుక సిరి తో కలిసి హాజరయ్యారు. క్రైస్తవు లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యే బోధించిన సేవే లక్ష్యం ప్రేమే మార్గం అనే సిద్ధాంతం తోనే తాము కూడా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. వాటి ద్వారానే తమకు ప్రజల్లో గుర్తింపు ఆదరణ లభించిందన్నారు. సామాజిక సేవకుడిగా ఉన్న తనను, ప్రజా ప్రతినిధిగా చేసిందన్నారు. ఇతరులకు ఉపకారం చేసే వారికి ఎప్పుడు ఆ ప్రభువు ఆశీస్సులు ఉంటాయని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసి మెలిసి అన్యోన్యంగా ఉండాలని, తోటి వారికి సహాయం చేసే విధంగా పనిచేయాలని కోరారు. సర్పంచ్ బంటు రేణుక సిరి మాట్లాడుతూ సర్వమత సమానత్వం సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సామాజిక సేవ లక్ష్యంగా తాను కూడా ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టానని, తన నిర్ణయాన్ని స్వాగతించిన గ్రామ ప్రజలకు, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గాజుల శ్రీనివాస్ నాయుడు, గాలం వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్, కందుల శ్యాంసుందర్ రెడ్డి, మన్నెం నాగయ్య, దారగాని సురేష్ గౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, గాలం మహేష్ యాదవ్,మధు కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# లాకప్ డెత్ చర్యల్లోనూ కుల వివక్షేనా

కోదాడ లాకప్ డెత్‌లో ద్వంద్వ వైఖరి? %-% ఎస్సైకి రక్షణ, అధికారికి సస్పెన్షన్!"

లాకప్ డెత్ చర్యల్లోనూ కుల వివక్షేనా? కోదాడ ఘటనపై భగ్గుమన్న బహుజన సంఘాలు"



కోదాడ టౌన్,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):

కోదాడలో జరిగిన కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరగలేదని ఆరోపిస్తూ బహుజన సంఘాలు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంలో స్థానిక శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి వివక్షతో వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లాకప్ డెత్‌కు ప్రత్యక్షంగా కారణమైన చిలుకూరు ఉపనిరీక్షకుడు సురేష్ రెడ్డిని విధుల నుంచి తొలగించకుండా జిల్లా పోలీసు కార్యాలయానికి అటాచ్ చేయగా, మరోవైపు గ్రామీణ వృత్తాధికారిని సస్పెండ్ చేయడం వెనుక కుల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని తెలంగాణ రాష్ట్ర టీ.ఎస్.ఏ. అధ్యక్షుడు ఎన్.ఎం. శ్రీకాంత్ ఆరోపించారు. సస్పెన్షన్‌లో కూడా కులం ఉందా?" అంటూప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలను దారి మళ్లించేందుకే ఈ చర్యలు తీసుకున్నారని, ఇది సమాజం తలదించుకునే స్థాయిలో ఉందని ఆయన విమర్శించారు. కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై సిట్టింగ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరపాలని, చిలుకూరు ఉపనిరీక్షకుడిని విధుల నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ వివక్షకు కారణమైన శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి బహుజన సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు.

# ప్రమాణ స్వీకారానికి ముందే పునాది..

త్రాగు నీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కొత్త సర్పంచ్ కృష్ణా నాయక్..

నూతనకల్.. డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసి చూపించాడు మండల పరిధిలోని బక్కహేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని మాట ఇచ్చినట్టుగానే ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు.. త్రాగునీటి సమస్యను తొలగించడానికి అపర భగీరథుడై తన సొంత నిధులతో బోరు వేయించి గ్రామస్తులకు త్రాగు నీటి కష్టాలను తీర్చాలు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి పని చేస్తారని మరోసారి తెలిపారు.. గ్రామంలో త్రాగు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన నూతన సర్పంచ్ ను గ్రామస్తులు ప్రశంసించారు. తమ దాహార్తిని తీర్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.



# గుండాల నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌కు ఎమ్మెల్యే అభినందనలు

గుండాల, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):



గుండాల మండల కేంద్రానికి చెందిన నూతన సర్పంచ్ దేవన బోయిన ఐలయ్య,ఉపసర్పంచ్ ఆవుల సాయిప్రసాద్‌లను ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి దిశగా ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన వార్డు మెంబర్లు మైస రమేష్, పండుగ ఉపేందర్,పల్లపు అండాలు,తో పాటు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆశా వర్కర్ల వినతి

నాంపల్లి, డిసెంబర్,20(ప్రజా జ్యోతి)

:గత మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న లెప్రసీ సర్వే, ఎన్నికల విధుల వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు శనివారం నాంపల్లి మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భవాని సాగర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో డబ్బులు ఇవ్వకుండా, ఆశా వర్కర్లు హాస్పిటల్లో లెట్ రూమ్ లు శుభ్రం చేయాలంటూ ఇది మీ బాధ్యత అంటూ చెప్పడం చాలా బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం తప్పదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు రామవత్ కవిత, కోరే లలిత, విజయలక్ష్మి, సిర్ర మమత,లక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.



# విద్యుత్ షాక్‌తో రైతు మృతి

### ఇల్లు నిండా కన్నీళ్లు.. పొలం నిండా నిశ్శబ్దం
### కుటుంబానికి అండగా ఉండాల్సిన రైతు.. విద్యుత్ షాక్‌తో దుర్మరణం



**కోదాడ టౌన్,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్‌లో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. బాలాజీ నగర్‌కు చెందిన భూక్యా రామకృష్ణ ప్రసాద్ (తాది) తన పొలంలో పనులు చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ తీగకు తగిలింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే ఒప్పకూలిపోయాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రామకృష్ణ ప్రసాద్ అకాల మరణం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రైతు కుటుంబాన్ని ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగానే ఉంటుంది..



**నూతనకల్.. డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సీనియర్ నాయకుడు పాల్వాయి విజయ్ తండ్రి ముత్తయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ మాట్లాడుతూ.. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.. కష్ట సుఖాల్లోనూ కార్యకర్తను పార్టీ నాయకత్వం ఆదుకుంటుందని ఆయన వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మాతంగి ఎల్లయ్య, నూతన ఉప సర్పంచ్ పాల్వాయి నాగేష్, కట్ట శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి ఎల్లయ్య, గంగాదారి పిచ్చయ్య, మిర్యాల ఎల్లయ్య, చిరంజీవి, సతీష్, వెంకటాచారి, సురేష్, సైదులు, గిరి, వినోద్, నాగరాజు, అజయ్, పాల్గొన్నారు.

## మల్లయ్య దశదినకర్మకు హాజరైన నాయకులు..



**నూతనకల్.. డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పుల మల్లయ్య ఇటీవల మృతిచెందగా శనివారం వారి దశదిన కర్మకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై మల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ మల్లయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్,సురకంటి లావణ్య మధు,నాయకులు చూడి లింగారెడ్డి,కొచ్చర్ల బాబు,ఉప్పుల వీరు యాదవ్, మన్యం రమేష్, సైదులు,సత్యనారాయణ,జటంగి శ్రీశైలం, యాదగిరి,చిరంజీవి, లింగయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శ

నూతనకల్..డిసెంబర్ 20, ప్రజా జ్యోతి:

మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తండ్రి మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు,బిజెపి జాతీయ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు శనివారం పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్క కొమురయ్య యాదవ్,మాతంగి వెంకన్న, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, దేవి రెడ్డి వెంకట్ రెడ్డి,బాణాల చంద్రారెడ్డి,బత్తిని లింగయ్య, ముగుల్ల వెంకన్న, క్రాంతి, విజయేందర్,మురలి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బ్యాగులు, పెన్నులు ప్యాడ్లు పంపిణీ

**కోదాడ టౌన్,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా వైయస్సార్ యూత్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకి 150 స్కూల్ బ్యాగులు, ప్యాడ్లు, పెన్నులు విద్యార్థులకి భోజనం సౌకర్యాలను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బల్లూరి స్నేహ దుర్గయ్య పాల్గొని విద్యార్థులకు బ్యాగులు, ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యూత్ సభ్యులను అభినందించారు. గ్రామంలో విద్యను బలోపేతం చేయడానికి యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి చినకోటయ్య, ఆదిరెడ్డి, పిడమర్తి కరుణ ఉపేందర్, కాసాని శ్రీను, కాసాని సత్యం, గద్దం రామిరెడ్డి, చెన్నారెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రెడ్డి,విజయమ్మ, పుష్ప, గోవర్ధన్ రెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సామ్రాజ్యం, సంతోషం, ఆసానమ్మ, సంధ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.







## ప్రమాణ స్వీకారానికి ముందే మాట నిలబెట్టుకున్న కొమ్మాయిపల్లి సర్పంచ్

### లక్ష్మీ తండాకు తాగునీటి సమస్యకు పరిష్కారం

**గుండాల, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

కొమ్మాయిపల్లి గ్రామ పరిధిలోని లక్ష్మీ తండా ప్రజలకు నెలల తరబడి ఎదురవుతున్న తాగునీటి సమస్యను నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నారాయణస్వామి ప్రమాణ స్వీకారం కాకముందే పరిష్కరించి తన మాటను నిలబెట్టుకున్నారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో లక్ష్మీ తండా ప్రజలకు తాగునీటి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చిన నారాయణస్వామి,ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఆ హామీని అమలు చేశారు.ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చొరవతో లక్ష్మీ తండాలో కొత్త మోటార్‌ను బిగించి తాగునీటి సరఫరాను ప్రారంభించారు.దీంతో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు తొలగిపోవడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను కార్యరూపం దాల్చిన నూతన సర్పంచ్ నారాయణస్వామికి లక్ష్మీ తండా ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ నారాయణస్వామి ఈ సందర్భంగా తెలిపారు.



# బహుమతులు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి చందా రమేష్

రాజాపేట, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)



రాజాపేట మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష శనివారం నిర్వహించారు.

ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారిని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ లక్ష్యాన్ని ఎప్పుడూ కూడా ఉన్నతంగా నిర్దేశించుకోవాలని అందరి జీవితంలో గణితం ఒక భాగమని గణితంలో నైపుణ్యం సంపాదిస్తే మిగిలిన అన్ని విషయాల్లో కూడా ముందంజలో ఉంటారని విద్యార్థి యొక్క చురుకుదనానికి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధన విషయంలో గణిత విద్యార్థి ఎప్పుడు ముందుంటారన్నారు.

టాలెంట్ టెస్ట్ లో ప్రతి ఒక్కరు చక్కటి ప్రతిభ కనబరచారని వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత టాలెంట్ టెస్ట్ హాజరైన విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వార్షిక పరీక్షల అతి దగ్గరగా ఉన్నందువల్ల సమయం వృధా చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు అమరేందర్, కనకయ్య బహుమతులను స్పాన్సర్ చేసారు.

ఈ కార్యక్రమంలో రాజాపేట మండల గణిత ఫోరం అధ్యక్షులు రాంప్రసాద్, గణిత ఉపాధ్యాయులు ప్రభాకర్ , పరమేష్ ,గణేష్ సత్తిరెడ్డి కనకయ్య, రమేష్ , సునీత, అమృత పాల్గొన్నారు.

# రైతులు ఎరువుల కోసం బుకింగ్ యాప్ ను వినియోగించాలి

**తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్**



సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి) : రైతులు ఇకనుంచి తమకు కావలసిన ఎరువులను కొనుగోలు చేయడానికి ఎరువుల బుకింగ్ యాప్ ను వాడుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్ లు రైతులను కోరారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో శనివారం ఎరువుల బుకింగ్ యాప్ పై మండల వ్యవసాయ అధికారిని పూజ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ సెల్ ఫోన్ ద్వారా యూరియా ఇతర ఎరువుల కోసం యాప్ ఓపెన్ చేసి పాసుబుక్ నెంబర్ను నమోదు చేయాలన్నారు. సెల్ ఫోన్ కు వచ్చిన ఓటీపీ నీ ఎంటర్ చేయగానే పాసుబుక్ ప్రకారం రైతుకు ఉన్న భూమి వివరాలు వస్తాయన్నారు. తర్వాత ఎరువుల సరఫరా చేసే డీలర్ సమాచారం నమోదు చేయాలన్నారు. వెంటనే ఎరువుల బుకింగ్ ఐడి వస్తుందని దాని ప్రకారం డీలర్ వద్దకు వెళ్లి బుక్ చేసుకున్న ఎరువులను కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లు శివకుమార్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను ఘనంగా సత్కరించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధి లో పలు మండలాలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలు గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను శనివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఘనంగా సత్కరించారు. దామరచర్ల మండలంలో గాంధీ నగర్, అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల, మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా, భల్లు నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గానికి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాంనాయక్ ,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ,కుర్ర శ్రీను నాయక్, సైదులు రెడ్డి,కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ ,మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండివెంకటేశ్వర్లు,ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్, ఊట్కూరి లింగారెడ్డి,సచిన్ నాయక్, రమావత్ వినోద్ నాయక్, గుండా సీతారాములు , రమేష్ నాయక్, అనిల్ నాయక్, బుజ్జి బాబు నాయక్, గూగులోతు కిషన్ నాయక్, నాగు నాయక్ ఉన్నారు.

# చేయూతగా నిలిచిన స్నేహం

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు**

గరిడేపల్లి,డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):

ప్రమాదవశాత్తు భార్య చనిపోయి బాధలో ఉన్న స్నేహితుని కుటుంబానికి చేయూతనందించింది స్నేహం. పక్కవారికి బాధ కలుగుతుందంటే పట్టించుకోని ప్రస్తుత సమాజంలో మానవత్వం ఇంకా మిగిలే ఉంది అని చాటి చెప్పే విధంగా ఆ స్నేహం నిలిచింది. బాధలో ఉన్న కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ నిలిచిన స్నేహితులు విలువైన స్నేహం ఇంకా బ్రతికే ఉంది అనటానికి అద్దం పడుతుందనటంలో సందేహం లేదు. గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామంలో కష్టాల్లో ఉన్న స్నేహితుని కుటుంబాన్ని ఆదుకునేందుకు గడ్డిపల్లి హైస్కూల్లో చదివిన 2013 బ్యాచ్ ముందుకు వచ్చింది. కుదురుషాపురం గ్రామానికి చెందిన సలిగంటి భార్గవి ప్రమాదవశాత్తు మృతి చెందింది. ఆమె కుటుంబానికి అండగా నిలిచి వారి బాధను ఎంతో కొంత తీర్చేందుకు ఆమె స్నేహితులు ముందుకు వచ్చారు. అందరూ కలిసి 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని భార్గవి కుటుంబానికి అందించారు. సహాయము చిన్నదైన, పెద్దదైన బాధలో ఉన్న కుటుంబానికి మేమంతా అండగా ఉన్నాం అనే హామీ ఆ కుటుంబానికి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందనే భావనతో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు ఆ స్నేహితులు పేర్కొన్నారు. స్నేహితుని కుటుంబానికి మీరు చేసిన సహాయం అందరికీ ఆదర్శంగా నిలవడమే కాక మిగిలిన వారిలో స్ఫూర్తి కలిగిస్తుందని ఆశిద్దాం.



# పల్లె ఓట్లలో పట్టు సాధించాం

## సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటిన బీఆర్ఎస్

## మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

హాలియా,డిసెంబర్20(ప్రజా జ్యోతి)



గడచిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక ఓట్ల శాతం సాధించి పట్టు నిలుపుకుందని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం హాలియాలో బీఆర్ఎస్ బలపరిచిన నాగార్జునసాగర్ నియోజకవర్గస్థాయి సర్పంచుల సన్మాన సభకు విచ్చేసి మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ రాజ్యం నడుపుతుందని విమర్శించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు పార్టీ మారినప్పటికీ కాంగ్రెస్ పార్టీగా చెప్పుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిత్యం కెసిఆర్ జపం చేస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు పట్టువదలకుండా రానున్న ప్రతి ఎన్నికల్లో విజయ డంకా మోగించాలని హితవు పలికారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తమ పార్టీ సర్పంచులను లోబర్చుకునేందుకు ఎత్తులు జిత్తులు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్,కంచర్ల భూపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎం సి కోటి రెడ్డి,మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి,మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య,రవి నాయక్,సత్యపాల్, మాజీ ఎంపీపీలు,జడ్పిటిసిలు, నూతన సర్పంచులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**హాలీయా,డిసెంబర్20(ప్రజా జ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు.గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ 500 ల బోనస్ విడుదల చేయడంతో శనివారం హాలియా పట్టణంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పండించిన పంటకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా చెల్లిస్తుందని తెలిపారు.రైతులకు కాంగ్రెస్ పాలనలోనే న్యాయం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో ఓ బి సి మండల అధ్యక్షుడు పిండి ఆంజనేయులు,కుందూరు వెంకటరెడ్డి,నకిరేకంటి సైదులు



మాదిగ,కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కట్ట రాకేష్,వెంకట్ రెడ్డి,ఎడవల్లి రంజిత్,జూపల్లి కోటేష్,రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**గరిడేపల్లి,డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వాసవి క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా ఎం. చంద్రశేఖర్,జనరల్ సెక్రెటరీ గా పోతుగంటి చంద్రశేఖర్,కోశాధికారి గా మేళ్లచెరువు రమేష్ లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వాసవి క్లబ్ గతంలో కంటే ఎక్కువగా సేవా కార్యక్రమాలు నిర్వహించి పేరు ప్రతిష్టలు మరింత పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీని క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**పోచంపల్లిలో 13వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం**

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):**



ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా నిలిచి అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాల్లో విజయం అందించారని భూదాన్ పోచంపల్లి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి



పట్టణ కేంద్రంలోని 13 వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించి, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వార్డులలోని ప్రధాన సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొని, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నూతన సర్పంచ్‌లు అంకితభావంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, తడక వెంకటేష్, పట్టణ అధ్యక్షులు భారత్ లవ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు సామ మోహన్ రెడ్డి, తడక రమేష్, మర్రి నర్సింహా రెడ్డి, గోరంటీ శ్రీనివాస్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కంచర్ల వెంకట్ రెడ్డి అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా నియామకం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల కమిషనర్ రిజిస్ట్రార్ ఆదేశాల మేరకు శనివారం పిఏసిఎస్ జూలూరు సంఘంలోని పీఐసీ కమిటీని రద్దు చేస్తూ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కంచర్ల వెంకట్ రెడ్డిని అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కంచర్ల వెంకట్ రెడ్డి శనివారం పిఏసిఎస్ జూలూరు సంఘంలో అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి )

స్థానిక సంస్థల ఎన్నికల్లో దండు మల్కాపురం సర్పంచ్ గా ఘన విజయం సాధించిన గిర్కటి నిరంజన్ గౌడ్ ను దేవలమ్మ నాగారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలసి



ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆరెస్ అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ నిరంజన్ గౌడ్ వారు కోరారు.అనంతరం, సర్పంచ్ నిరంజన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా దేవలమ్మ నాగారం వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని తిరిగి సన్మానిస్తూ, వారిపై ప్రజల విశ్వాసం గలకలిక లాంటి విషయమని, గ్రామ ప్రజల సంకల్పం, ఆత్మీయతను ప్రతిబింబించే ఘట్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, డోనూరు జనార్దన్ రెడ్డి, కొండ విజయ్ కుమార్ గౌడ్, పాక లక్ష్మణ్, డోనూరు కిరణ్ రెడ్డి,సాయిని శంకర్,కుశల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం

**చౌటుప్పల్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్‌తో పాటు వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులను శనివారం గ్రామానికి చెందిన శ్రీరామ ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. నూతన ప్రజాప్రతినిధులను పూలమాలలు, శాలువాలతో ఆత్మీయంగా అభినందించారు.అలాగే సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపులో కీలకపాత్ర వహించిన శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వరకంతం జంగారెడ్డిని ప్రత్యేకంగా సత్కరించారు. ఎన్నికల సమయంలో ప్రజలను సమన్వయం చేస్తూ నాయకత్వం వహించినందుకు ఆయనకు ఆటో యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆటో యూనియన్ నాయకులు



మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో సర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన బాధ్యతను నిజాయితీగా నిర్వహించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూపాల్ పల్లిలో కొనసాగుతున్న ధర్మ ప్రచార కార్యక్రమం.





**యాదగిరిగుట్ట డిసెంబర్20(ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్ట ధర్మ ప్రచార కార్యక్రమం శనివారం భూపాలపల్లిలో కొనసాగింది. దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో మరియు ఘనంగా నిర్వహించబడింది. వేదోక్త విధానాలు, ఆగమ శాస్త్రోక్త నియమాలను అనుసరించి, మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణలు, సంప్రదాయ ఆచారాలతో ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. భాగంగా దేవస్థానం సనాతన ధర్మం యొక్క మహత్తును, హిందూ ఆచారాలు-సంప్రదాయాలను, భక్తి తత్వాన్ని ప్రజలలో మరింత లోతుగా నాటేందుకు లక్ష్యంగా పెట్టుకొని, ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ప్రచార రథం ద్వారా వివిధ గ్రామాలు, పట్టణాలు మరియు మారుమూల ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తోంది. ఈ ప్రచార రథం ద్వారా శ్రీ స్వామి వారి విశిష్టత, ధార్మిక సందేశాలు, భక్తి గీతాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాల ద్వారా ప్రజల్లో ధార్మిక చైతన్యం పెంపొందించబడుతోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో భూపాలపల్లి పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి దివ్య దర్శనం చేసుకొని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. దేవస్థానానికి చెందిన అర్చక స్వాములు, వేద పండితులు, సిబ్బంది సమన్వయంతో, శాస్త్రోక్తంగా , అత్యంత వైభవంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. కళ్యాణ నిర్వహణకు ఈ దేవస్థానము ద్వారా పి. నవీన్, సహాయ కార్యనిర్వహనధికారి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, ఐఎఎస్, ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరై స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, భూపాలపల్లిలో జరుగుచున్న శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవమునకు సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీ రాజేశ్వర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. కార్యక్రమములో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు,సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంపై స్థానిక భక్తులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ దేవస్థానం చేపడుతున్న ధార్మిక సేవలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని ప్రాంతాలలో ప్రచార రథం ద్వారా స్వామి వారి కళ్యాణాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్ రావు ఈ సందర్భంగా తెలియజేశారు.

# టాకా రోడ్డు ప్రక్షాళనతో.. తొలగనున్న ట్రాఫిక్ ఇక్కట్లు

## 1.25 కోట్లతో నందిపాడు బైపాస్ వరకు 60ఫీట్ల రోడ్డు గా మార్చేందుకు సన్నాహాలు

## మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పరిశీలన





**మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే రహదారుల్లో ప్రధానమైన టాకా రోడ్డు లో ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించేందుకు 1.25 కోట్ల నిధులతో రోడ్డు వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టారు మున్సిపల్ అధికారులు. మిర్యాలగూడ పట్టణంలో కోదాడ - జడ్చర్ల హైవే నుండి నార్కట్ పల్లి - అద్దంకి రహదారి ( నందిపాడు బైపాస్ ) వరకు ఉన్న టాకా రోడ్డు అనేక గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిగా ఉంది. ఇరుకుగా ఉన్న ఈ దారి వెంట ప్రయాణం అంటే ప్రజలు నానా యాతన పడాల్సి వస్తుండేది. దీనిని గమనించిన స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రజల ఫిర్యాదు మేరకు ఇబ్బందులు తొలగించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా 74 కోట్లతో పట్టణం లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా టాకా రోడ్డును వెడల్పు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇటీవల మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి లు పనులకు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా కోటి 25 లక్షల రూపాయల నిధులతో, మిర్యాలగూడ మాస్టర్ ప్లాన్ లో రూపొందించిన నిబంధనల మేరకు 60 ఫీట్ల సి సి రోడ్డుగా వెడల్పు చేసేందుకు అధికారులు నిర్ణయించినట్లు కమిషనర్ జి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నుండి మార్కింగ్ పనులు ప్రారంభిస్తామని, త్వరలోనే పూర్తి చేసి సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు చేపట్టనున్న కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. శనివారం అధికారులతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ కాలినడకన టాకారోడ్డు ను పరిశీలించారు. స్థానిక ప్రజలు,వ్యాపారులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డి ఇ వెంకన్న, టౌన్ ప్లానింగ్ అధికారులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న, బలుగూరి శ్రీనివాస్, ఇతర కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహుని దర్శించుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే...

యాదగిరిగుట్ట డిసెంబర్20(ప్రజా జ్యోతి):యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వామివారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం స్వామివారి మహా లడ్డు ప్రసాదం అందజేశారు. సాంస్కృతిక



కార్యక్రమాల్లో భాగంగా శనివారం భ్రమరి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ శ సునీత (హైదరాబాద్) వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించబడింది.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను అభినందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట డిసెంబర్20 (ప్రజా జ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య గెలిపించిన నేపథ్యంలో అందరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.అదే విధంగా గెలిచిన అభ్యర్థులతో పాటు..పలు గ్రామాల్లో ఓడిపోయిన అభ్యర్థులను బీర్ల అయిలయ్య స్వయంగా వారి ఇంటికి వెళ్లి కలిసి ధైర్యం ఇస్తూ, గ్రామ అభివృద్ధిలో ముందు ఉండాలన్నారు...పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఎలా ఓడిపోయారో ఎక్కడ లోపం ఉందో తెలుసుకున్నారు..గ్రామంలో ఓడిపోవడం అంటే గెలుపుగా భవిస్తూ గ్రామ అభివృద్ధి విషయంలో ప్రథమ స్థానం ఓడిపోయిన అభ్యర్థి చేతుల మీదుగా పథకాలు,అభివృద్ధి పనులు చేస్తామని బీర్ల అయిలయ్య ధైర్యం అందజేస్తున్నారు..శనివారం రోజు గుండాల మండలంలోని ఆనంతారం, సుద్దాల,వెల్మజాల,పాచిల్ల, తుర్కలాశపురం,పెద్దపాడిశాల,మసాన్ పల్లి గ్రామంలో బీర్ల అయిలయ్య ,పర్యటించి ఓడిపోయిన సర్పంచులకు ధైర్యం నింపి అండగా ఉంటామన్నారు.



# తెలంగాణ సాధనలో ఉద్యమకారులది కీలక పాత్ర



**హాలియా,డిసెంబర్20(ప్రజా జ్యోతి)**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఉద్యమకారులది కీలక పాత్ర అని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు.నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి హాలియా పట్టణానికి విచ్చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మలిదశ ఉద్యమ కారుడు వర్ర వెంకటరెడ్డి – గంగాభవాని ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి వీలు కుదురక రాకపోవడంతో శనివారం హలియా పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఇంటికి కుటుంబ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యమ కాలం నాటి విషయాలను ముచ్చటించారు.కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి,రవీంద్ర కుమార్ నాయక్,ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,నూతన సర్పంచ్ కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,ఎల్లయ్య, జలీల్ తదితరులు ఉన్నారు.

# లక్ష్మి నరసింహస్వామి ఆలయం లో ఇ ఏస్ ఏస్ ఎల్ బయోమెట్రిక్ అటెండ్ సిస్టమ్

**యాదగిరిగుట్ట డిసెంబర్20(ప్రజాజ్యోతి)**



దేవస్థాన సిబ్బంది హాజరు వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించే లక్ష్యంతో, దేవస్థానంలో ఇ ఏస్ ఏస్ ఎల్ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ను అమలు చేయడం జరిగింది. ఈ నూతన విధానం ద్వారా సిబ్బంది హాజరు నమోదులో స్పష్టతతో పాటు నియమితత్వం మరింత బలోపేతం కానుంది. ఈ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా దేవస్థాన సిబ్బంది హాజరు నిర్వహణ పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగనుంది. ప్రతి సిబ్బంది యొక్క హాజరు వివరములు రియల్‌టైమ్‌లో నమోదు చేయబడుతూ, నిమిషాల వ్యవధిలోనే మొబైల్ యాప్ ద్వారా



తక్షణమే పొందగలిగే సౌకర్యం ఈ వ్యవస్థలో అందుబాటులో ఉంది. దీనివల్ల హాజరు పర్యవేక్షణ మరింత సులభంగా, వేగవంతంగా నిర్వహించగలగడం సాధ్యమవుతుంది. ఈ నూతన వ్యవస్థ అమలుతో సిబ్బంది హాజరు వివరములు పూర్తిగా పారదర్శకంగా ఉండటంతో పాటు, మానవ తప్పిదాలకు అవకాశం గణనీయంగా తగ్గి, హాజరు నిర్వహణలో నమ్మకత పెరుగుతుంది. తద్వారా దేవస్థాన పరిపాలనా వ్యవస్థలో సమర్థత, బాధ్యతాభావం మరియు క్రమశిక్షణ మరింత మెరుగుపడనున్నాయి. అదేవిధంగా, ఈ డిజిటల్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా దేవస్థాన పాలనలో సాంకేతికత వినియోగం మరింత విస్తరించనుండగా, ఆధునిక, స్మార్ట్ పాలన దిశగా దేవస్థానం మరో కీలక ముందడుగు వేసినట్లుగా తెలియజేయబడుతుంది. ఈ సందర్భంగా, ఈ రోజు శ్రీయుత కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకటరావు బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌లో సిబ్బంది వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. సిబ్బంది పేర్లు, హోదాలు, విభాగాలు, మొబైల్ నంబర్లు తదితర వివరాలు సరిగ్గా నమోదు అవుతున్నాయా అనే అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి , ప్రతి సిబ్బంది వివరాలు పూర్తిగా, ఖచ్చితంగా మరియు తప్పులులేకుండా నమోదు చేయబడేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, బయోమెట్రిక్ హాజరు నమోదు ప్రతిరోజూ క్రమబద్ధంగా జరిగేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఈ బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్‌ను వినియోగించి, హాజరు నమోదు విషయంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని శ్రీయుత కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకటరావు స్పష్టమైన మార్గనిర్దేశాలు జారీ చేశారు. ఈ దేవస్థానంలో ఏర్పాటు చేసిన ఇట్టి బయోమెట్రిక్ యంత్రాలను హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ కాంట్రాక్టర్స్ సంస్థ వారు విరాళంగా అందజేసియున్నారు.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

## అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ

**న్యూయార్క్,**

అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి

**న్యూయార్క్,**

సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్‌ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

# తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.